దీవి సుబ్బారావు

# హంసలదీవి



# హంసలదీవి

కవితలు

దీవి సుబ్బారావు

నా అర్ధాంగి

భారతికి

HAMSALADIVI
Poems
by
DEEVI SUBBARAO

First Edition: November, 1999
Cover Design: Anand AVBS

Price : Rs. 50

For Copies:
Deevi subbarao
Plot No. 143
Vasavi Colony, Dilsukhnager
Hyderabad - 500035

Composed at:
21st Century Business Communications,
Dilsukhnager, Hyderabad-60

Printed at:
Sai Srinivasa Printers
Khairathabab, Hyderabad- 500004

This book is digitized and brought to you by Kinige

# విషయసూచిక

అవతారిక ....................................................................................7

ద్వంద్వాతీతం....................................................................................9

నిధి చాలా సుఖమా....................................................................................13

పండితాలోకం....................................................................................16

భామతి....................................................................................18

పైగంబరు ....................................................................................20

సురవరం ....................................................................................22

చేవగల చివురుకొమ్మ ....................................................................................24

శివేతరక్షతి ....................................................................................26

బాలచంద్రుడు....................................................................................28

రసాభాస....................................................................................31

దుష్ట సమాసం ....................................................................................33

అల్లా నిర్ణయం ....................................................................................35

బడేగులామలీ ....................................................................................37

దొరసానమ్మ దయార్ద్రహృదయం....................................................................................39

ఓ ఫకీరు....................................................................................41

ఆశాపాశం ....................................................................................43

జరాదుఃఖం ....................................................................................45

బౌద్ధశిల్పం ....................................................................................................47

భర్తృహరి .......................................................................................................51

ధనవంతుడి లేమి ..........................................................................................55

పరుగు ...........................................................................................................57

స్వారాజ్యం .....................................................................................................59

సఖ్యం సాప్తపదీనం .........................................................................................61

స్వామి సంకల్పం............................................................................................64

సాధువాక్కు......................................................................................................66

అనల్ హక్.......................................................................................................72

కరోమన్ ఘుట్ ..............................................................................................74

ప్రవచనం .........................................................................................................76

గాలీబ్ గొప్ప ....................................................................................................79

పచ్చగడ్డి ఈనాం ...........................................................................................82

సృష్టికొనసాగుతుంది ......................................................................................86

అనీస్ ఉర్ రహ్మాన్..........................................................................................93

చిరంజీవి........................................................................................................96

సంగీత జ్ఞానము వినా ....................................................................................98

జ్ఞాని..............................................................................................................100

ఏలేశ్వరాచార్యులు .......................................................................................101

మానస సంచరరే ........................................................................105

నారాయణ భట్టత్తిరి ........................................................................106

కుమారీ కంకణం ........................................................................109

అభినవ గుప్తుడు ........................................................................112

అభౌతికం ........................................................................115

ప్రత్యయం ........................................................................116

వట్టెం శాస్త్రులు ........................................................................119

మోక్షగామి ........................................................................123

గతానుగతికం ........................................................................128

సాతత్ర చిత్రాయతే ........................................................................131

సిద్ధేంద్రయోగి ........................................................................135

విద్య ఒకరి సొత్తు గాదు ........................................................................139

లఘుత్వం ........................................................................141

వీణధనం ........................................................................142

హంసలదీవి ........................................................................144

# అవతారిక

అన్ని కాలాల్లో అన్ని దేశాల్లో వుంటారు

యోగులు ఫకీర్లు ఆధ్యాత్మికజీవనులు సిద్ధులు

సంగీతజ్ఞులు కవులు కళాకారులు పండితులు

సాధ్వీమతల్లులు శిల్పులు ఉదాత్తచరితులు జ్ఞానులు

తేనెవాకలు కురిపిస్తూ

ఇంద్రధనస్సులు విరియిస్తూ

సదా నిమగ్నమై వుంటారు

లోకోపకారమైన కృషిలో వారందరు

వాళ్ళే ఇక్కడ

పరమహంసలు

వాళ్ళు విహరించిన చోటే

హంసలదీవి

వాళ్లే ఆధారం

ఎప్పటికేనా తరించవలసివస్తే మనం

చెప్తుంటారు వీరి గురించిన విశేషాలు

సంప్రదాయం తెలిసిన పండితులు

వింటూ వుంటాము కొన్నిటిని

పల్లెటూళ్ళలో తలపండిన పెద్దల దగ్గర

కాపాడబడుతూ వస్తున్నవి అలా ఇవి

ప్రజల నోళ్ళలో నానుతూ ఎంతో కాలంగా

చూడము సాధారణంగా

పుస్తకాల్లో వీటిని ఎక్కడా

అలా విన్న వాటిల్లో తీసుకొని కొన్నిటిని

అల్లిన కవితాసంపుటి ఈ హంసలదీవి

ప్రాతఃస్మరణీయాలు గదా

పుణ్యవర్తనుల జీవితాలు

# ద్వంద్వాతీతం

భోజనానికి కూర్చోబోతున్న వసిష్ఠుల వారికి

అవతలి ఒడ్డున కనిపించాడు

తపస్సు చేసుకుంటూ భరద్వాజ మహర్షి

అతిథికి పెట్టకుండా ఎలాగని

అన్నం మూట గట్టుకొని వెళ్ళి తినపెట్టి రమ్మని

అరుంధతమ్మకు పని పురమాయించాడు.

ఆయమ్మ అసాధ్యురాలు

గంగ నిండి పారుతోంది

ఎలాగు దాటేది అంది

అందుకాయన

నీ కొచ్చిన భయం ఏమీ లేదమ్మీ

నిత్య బ్రహ్మచారి అయిన వసిష్ఠుని పంపున

అవతలి ఒడ్డుకు వెళ్తున్నాను దారివ్వమని

గంగమ్మ తల్లినడుగు ఇస్తుంది బేగి

అన్నాడు

ఆ మాటకు సరేనని

అన్నం మూట నెత్తిన పెట్టుకొని

గంగమ్మ తల్లితో ఆయన చెప్పమన్నట్లే చెప్పి

చీలమండలు మునుగకుండ

చీరకుచ్చీళ్ళు తుడువకుండ

నీటి మీద నడుచుకొంటూ వెళ్లింది

వెళ్ళి అవతలి ఒడ్డున వున్న మునికి

అన్నం తినపెట్టింది

ఆయన శుభ్రంగా తిని

అన్నాడు తల్లీ ఇక నీవు వెళ్ళిరా అని

గంగ నిండి పారుతోంది

ఎలాగు స్వామీ దాటేది అంది

దానిదేమున్నదమ్మా

నిత్య ఉపవాసి అయిన భరద్వాజుని పంపున

అవతలి ఒడ్డుకు వెళ్తున్నాను దారివ్వమని

గంగమ్మ తల్లి నడుగు బేగి ఇస్తుంది

అన్నాడు

ఆ మాటకూ సరేనని

తినేసిన అన్నం మూట దులిపి బుజాన వేసుకొని

గంగమ్మ తల్లితో ఆయన చెప్పమన్నట్లే చెప్పి

చీలమండలు మునుగకుండ

చీరకుచ్చీళ్ళు తడువకుండ

నీటి మీద నడుచుకొంటూ వచ్చి

పెనిమిటిని కలుసుకొంది

ఇద్దరి భోజనాలు ముగిశాక
సాయంత్రం పూట చల్లటి గాలికి
సర్వప్రాణులూ సహజంగానే శాంతిని పొందాక
ముసిముసి నవ్వులు నవ్వుతూ
అన్నీ తెలిసిన ఆయమ్మ అడిగింది

ఇదెక్కడి చోద్యం స్వామీ
ఇంత కాలంగా నాతో కాపురం జేస్తూ
గంపెడు పిల్లల్ని కూడా కన్న మీరేమిటి
నిత్య బ్రహ్మచారులేమిటి

అవతలి వొడ్డున వున్న ఆయన
అప్పుడే అన్నం నా చేతి మీదుగా తిని
వెంటనే చేయి పూర్తిగా తడారకుండానే
తను నిత్య ఉపవాసిననటం ఏమిటి
ఎట్లా అవుతయ్యి సత్యం మీ ఇద్దరి మాటలు
అంతటి గంగమ్మ తల్లి ఎట్లా వంత పలికింది
చెప్పండి స్వామీ కాస్తంత విడమర్చి

ఓసి అసాధ్యురాలా విను
ఏముంది ఇందులో విడమర్చేందుకు
తీసుకెళ్ళావు అన్నం నీవాయనకీపూట - తిన్నాడు
తీసుకెళ్ళలేదు - తినడు
లేదాయనకు తేడా తినటం తినక పోవటంలో

భావస్థితి స్థిరం ఎప్పుడూ ఆయనకు

అందుకే ఆయన నిత్య ఉపవాసి కింద లెక్క

ఇక నా సంగతంటావా

తిండి విషయంలో ఆయనెలాగో

కాపురం చేసేదాంట్లో నేనలాగ

కాబట్టి నేను నిత్య బ్రహ్మచారిని

అని వారు బోధ పరిచారు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1065**

* * *

**Read other books of Deevi Subbarao @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=314**